ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్
ఆదివారం, 31 ఆగస్టు 2025





# పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

- కలెక్టర్ కుమార్ దీపక్

- నస్పూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త

2 లో..

## అర్ధవార్షికం కావస్తున్నా

# అందని వేతనాలు..!






* ఐటీడీఏ లోని గిరిజన ఆశ్రమ పాఠశాల సీఆర్టీల దీనస్థితి
* కొనసాగింపు ఉత్తర్వులు లేదని కాలయాపన
* గిరిజన విద్యాభివృద్ధికి సీఆర్టీలదే కీలకపాత్ర

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సీఆర్టీ (ఒప్పంద ఉపాధ్యాయులు)లకు గత ఐదు నెలల నుంచి జీతాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు సీఆర్టీ సంఘ నాయకులు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1204 సీఆర్టీలు విధులు నిర్వహిస్తున్నారు. 2 లో..

# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి రెవెన్యూ, పోలీసు, రవాణా, రోడ్లుభవనాలు శాఖ, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఆర్.టి.సి. అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, వైద్య ఆరోగ్యశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్)లను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రహదారులపై పశువుల వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు పశువులను తరలించేందుకు జిల్లా కేంద్రంలో గోశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రోడ్డు భద్రతా నిబంధనలు ఉల్లంఘించడంపై మిగతా 2లో..



# ప్రవచనాలు, ధ్యాన బోధనలు స్ఫూర్తిదాయకం

* ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యుడు గొడం నగేష్



ఆసిఫాబాద్ ఆగస్టు 30 ప్రభాతవార్త

సద్గురు పూలాజీ బాబా ప్రవచనాలు, ధ్యాన బోధలు స్ఫూర్తిదాయకమని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్ అన్నారు. శనివారం జిల్లాలోని జైనూర్ మండలం పాట్నాపూర్ గ్రామంలో గల సిద్దేశ్వర సంస్థాన్ లో నిర్వహించిన పూలాజీ బాబా 101వ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా ఎస్. పి. కాంతిలాల్ సుభాష్, కిన్వాట్ నియోజకవర్గ శాసనసభ్యులు భీమ్ రావు కేరం, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులతో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యుడు మాట్లాడుతూ పూలాజీ బాబా చూపిన ఆధ్యాత్మిక, ధ్యాన సన్మార్గాలు ఎంతో గొప్పవని, తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలలో బాబా ప్రవచనాలు, బోధనల వల్ల ఎన్నో కుటుంబాలు ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తున్నాయని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఆధ్యాత్మిక సన్మార్గాన్ని చూపిన మహనీయుడని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూలాజీ బాబా ప్రజల జీవితాలలో మార్పు రావాలని చేసిన ఆధ్యాత్మిక సేవలు చిరస్మరణీయమని, మహనీయులు అందించిన బోధనలు ముందు తరాల వారికి అందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ప్రజలంతా ఆధ్యాత్మిక శాంతి మార్గంలో నడవాలని, మానవ సేవయే మాధవ సేవగా పులాజీ బాబా కృషి చేశారని తెలిపారు. ప్రతి మనిషి పని చేసుకుంటూ తాను అనుకున్న పనులు అవుతాయనే నమ్మకంతో సన్మార్గంలో నడవాలని తెలిపారు. పూలాజి బాబా తపస్సు చేసిన దామాజీ లోయకు రోడ్డుతో పాటు మోలిక వసతుల కల్పనకు ప్రభుత్వ ఆదేశాల మేరకు కృషి చేస్తామని తెలిపారు. పూలాజీ బాబా జయంతి వేడుకలకు హాజరైన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, ఆధ్యాత్మిక మార్గాలపై ఎగ్జిబిషన్ స్టాళ్ల ఏర్పాటు, అధికసంఖ్యలో మిగతా 2లో..

# భారీ వర్షాలతో రైతులు విలవిల

* పోటెత్తిన వరదతో నీట మునిగిన పంటలు
* ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్న రైతులు



- లక్ష్మణచాండ, ఆగస్టు 30, ప్రభాతవార్త

2 లో..

# పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

**నస్పూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త**

భారీ వర్షాల కారణంగా ఏర్పడుతున్న వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలో, మాతా శిశు ఆసుపత్రి, రామ్ నగర్ ప్రాంతాలలో వరద పరిస్థితిని డి.సి.పి ఎ.భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంపత్, ఎ.సి.పి. ప్రకాష్, మండల తహసిల్దార్ రఫతుల్లాలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరిందని తెలిపారు. వరద నీటి కారణంగా మొదట ప్రభావితమయ్యే మాత శిశు ఆసుపత్రి నుండి గర్భిణీలు, బాలింతలు, పిల్లలను ఇతర ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల నుండి 27 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాలలో నీటి ట్యాంకుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని, సీజనల్



వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వాగులు, నది ఉధృతంగా ప్రవహిస్తున్న అందడం సమీప ప్రాంతాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందని, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్/పంచాయితీ శాఖల సమన్వయంతో ప్రజా రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు చోటు లేకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలకు తక్షణ సహాయం, సమాచారం అందించేందుకు జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736 250501 నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు అందుబాటులో ఉంటూ తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

(మొదటిపేజీ తరువాయి)

కఠిన చర్యలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనం నడుపుతూ 2వ సారి పట్టుబడితే లైసెన్స్ రద్దు చేయాలని తెలిపారు. భవనాలలో సెల్లార్‌ను పార్కింగ్ కోసం మాత్రమే వినియోగించాలని, అద్దెకు ఇవ్వకూడదని తెలిపారు. జాతీయ రహదారి 63కి ఇరువైపులా షోల్డర్లు, వంతెనలు, కల్వర్టులకు పెయింటింగ్, క్రాస్‌డ్రైనేజ్ వ్యవస్థ, నాలుగు వరుసల కాన్ఫిగరేషన్ నవీకరణ అంశాలపై పర్యవేక్షి ంచాలని తెలిపారు. మూలమలుపులు, వేగనిరోధకాలు, వేగ పరిమితి, యు టర్న్, ఇతర సూచికలను ఏర్పాటు చేసి వాహనదారుల రక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారుల మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డుల ఏర్పాటు, ప్రమాదాల నియంత్రణలో భాగంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి వాహనాల వేగ నియంత్రణ, సూచిక బోర్డులు, రేడియమ్స్, లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొందాలని తెలిపారు. జిల్లాలోని జన్నారం మండలం పొనకల్, శ్రీరాంపూర్ ఆర్.టి.సి. బస్టాండ్‌లో బస్సులు రోడ్డుపై నిలుపడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, బస్టాండ్ లోపలికి వెళ్ళి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంచిర్యాల పట్టణం, మందమర్రి మండల కేంద్రంలోని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిల వద్ద రోడ్లపై కూరగాయల విక్రయం ద్వారా వాహన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మంచిర్యాల, బెల్లంపల్లి ఎ.సి.పి.లు ప్రకాష్, రవికుమార్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, రోడ్లుభవనాలు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, పోలీసు శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవచనాలు, ధ్యాన బోధనలు స్ఫూర్తిదాయకం

(మొదటిపేజీ తరువాయి)

భక్తులు హాజరు కావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ సమన్వయంతో బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం సద్గురు పూలాజీ బాబా జీవిత చరిత్ర, ప్రవచనాల ధ్యాన మార్గాలపై మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ కొటు కులే, భక్తురాలు కమల రచించిన గ్రంథాలను, క్యాసెట్ ను ఆవిష్కరించారు. జయంతి వేడుకలలో పాల్గొన్న భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ప్రత్యేక ఉపపాలన అధికారి రాందాస్, ఆదిలాబాద్ డి.ఎస్.పి. రఘునాథ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, ఉట్నూర్ పి.వి.పి.జి. ఎ.పి.ఓ. మెస్రం మనోహర్, మహారాష్ట్ర మాజీ మంత్రి శివాజీ రావు, మాజీ శాసనసభ్యులు ఉత్తం రావు ఇంగ్లే, జైనూర్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాధ్ రావు, ఉత్తం రావు, ఆదిలాబాద్ గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, ఆసిఫాబాద్ విద్యుత్ శాఖ ఎస్. ఈ. శేషరావు, సంబంధిత శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులు, సిద్దేశ్వర సంస్థాన్ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.




# అర్ధవార్షికం కావస్తున్నా అందని వేతనాలు..!

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

జిల్లాల వారీగా ఆదిలాబాద్ 480, కొమురం భీం ఆసిఫాబాద్ 460, నిర్మల్ 160, మంచిర్యాల జిల్లాలో 104 మంది విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ఏప్రిల్, మే, జూన్, జూలై, ఆగస్టు వరకు ప్రభుత్వం జీతాలు చెల్లించలేదని ఆవేదన చెందుతున్నారు. 2025 26 విద్యా సంవత్సరానికి ఒప్పంద ఉపాధ్యాయుల కొనసాగింపు ఉత్తర్వులు ఆర్థిక శాఖ నుంచి వెలువడలేదని, ట్రెజరీలో జీతాలు చెల్లించడం లేదని వారు తెలిపారు. ఇకనైనా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించి వేతనాలు మంజూరు చేయాలని సీఆర్‌టీలు తెలిపారు.

## భారీ వర్షాలతో రైతులు విలవిల

**లక్ష్మణచాంద, ఆగస్టు 30, ప్రభాతవార్త**

భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి వరదతో మండలంలోని పీచర, ధర్మారం, చింతల్ చాందా, మునిపెల్లి ,పార్‌పెల్లి, మాచపూర్, చామన్‌పెల్లి గ్రామాలలో వంద ఎకరాలలో పంటలు మునిగిపోయినాయి. పత్తి, మొక్కజొన్న, సోయా, వరి ,పసుపు పంటలు పూర్తిగా నీటిలో మునిగాయి ఏటా ఇదే పరిస్థితి. గత రెండేళ్లుగా భారీ వర్షాలతో వివిధ గ్రామాల్లో పంట నీటమునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది కూడా భారీ వర్షాలు పడడంతో నష్టం మరింత తీవ్రమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అందించే పరిహారంపై రైతుల ఆశలు సోయాబీన్ ,మొక్కజొన్న, పంటలు ప్రస్తుతం కోతకు సిద్ధంగా ఉన్నాయి. పంట చేతికి వచ్చే సమయంలో వరదలు ముంచెత్తడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను ప్రభుత్వ ఆదుకొని పరిహారం చెల్లించాలని వేడుకుంటున్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**సిరికొండ, ఆగస్టు 30, ప్రభాతవార్త**

ఇచ్చోడ సర్కిల్ పరిధిలోని సిరికొండ, గుడిహత్నూర్, నేరేడిగొండ మండలాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని సీఐ రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమంలో భాగంగా డీజే సౌండ్ సిస్టం, కలర్స్, పేపర్స్, లేజర్ లైట్లు, మెర్క్యురీ లైట్లు వంటి వాటిని వినియోగించడం నిషేధించబడిందని తెలిపారు. ఎవరైనా ఉల్లంఘనలను అతిక్రమిస్తే గణేష్ మండపాల నిర్వాహకులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పదవీ విరమణ పొందిన మైనింగ్ సర్దార్‌కు సన్మానం

**నస్పూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త**

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్.కె న్యూటెక్ గనిలో సీనియర్ మైనింగ్ సర్దార్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఎండీ అక్రమ్ పాషాను గ్రూపు ఏజెంట్ కుర్మ రాజేందర్, ఎస్టీపీపీ డీజీఎం ఇ. స్వామిరాజు, గని మేనేజర్ కురుపాటి శ్రీనివాసులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 39 ఏళ్ల సుదీర్ఘ కాలం ఎండీ అక్రమ్ పాషా సంస్థలో తన సేవలు అందించారని గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ తర్వాత తదుపరి జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో గని రక్షణాధికారి కొట్టె రమేష్, గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, తెబొగకాసం ప్రధాన కార్యదర్శి కె.సురేందర్ రెడ్డి, ఇంజినీర్ కృష్ణ, వెంటిలేషన్ అధికారి చంద్రమోళి, సర్వే అధికారి పిచ్చేశ్వర్ రావు, అండర్ మేనేజర్లు సాత్విక్, పరమేశ్వర్, ఇతర అధికారులు, నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





## చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**జన్నారం, ఆగస్టు 30, ప్రభాతవార్త**

చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని స్థానిక తహసిల్దార్ సి. రాజమనోహర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బాదంపల్లి గ్రామంలో పౌర హక్కుల దినాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అంటరానితనం, అస్పృశ్యత నేరమన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకోవాలని,హక్కుల గురించి అందరూ తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హుమర్ షరీఫ్, గ్రామ కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**నస్పూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త**




వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఐకమత్యంగా జరుపుకోవాలని హిందూ ఉత్సవ సమితి మంచిర్యాల అధ్యక్ష, కార్య దర్శులు చుంచు రాజ్‌కిరణ్, కర్ణకంటి రవీందర్‌లు తెలిపారు. శనివారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో వారు మాట్లాడుతూ, వినాయక నిమజ్జనం తేదీ విషయంలో భక్తులు ఎలాంటి అయోమయానికి గురి కావద్దని, వేద పండితుల సూచన మేరకు సెప్టెంబర్ 6న నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నస్పూర్ పట్టణంలోని సిసిసి కార్నర్ వద్ద శోభాయాత్రను తిలకించేందుకు సంబంధిత అధికారులు వేదిక ఏర్పాటు చేయాలని కోరారు. ఇటీవల కురుస్తున్న వర్షాల దృష్ట్యా పట్టణ పరిధిలోని అన్ని వినాయక మండపాల పరిసరాల్లో మున్సిపల్ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి జిల్లా ఉపాధ్యక్షులు పూదరి ప్రభాకర్, నస్పూర్ పట్టణ అధ్యక్షుడు ఎర్ర తిరుపతి, నాయకులు పాలమాకుల వెంకటరెడ్డి, కీర్తి నవీన్, సదరపు శ్రీనివాస్, రాజేందర్, గోళ్ళ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


## నేడు సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ కమిటీ సమీక్ష సమావేశం

**మందమర్రి, ఆగస్టు 30, ప్రభాతవార్త**

మందమర్రి ఏరియాలోని సిఆర్ క్లబ్‌లో ఆదివారం రోజున సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం 7856/2001 కమిటీ సమావేశం కానున్నారని బెల్లంపల్లి రీజియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ భూక్య పరుశురాం, మందమర్రి ఏరియా సెక్రటరీ దారావత్ తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో మందమర్రి ఏరియా మైన్స్, డిపార్ట్మెంట్ కమిటీలను ఎన్నుకొని గిరిజన ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి పూనుకున్నట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ ఎన్నికను పర్యవేక్షి ంచడానికి రాష్ట్ర అధ్యక్షులు దారావత్ పంతుల నాయక్, కార్యదర్శులు భూక్యా నాగేశ్వరావు, బెల్లంపల్లి రీజియన్ వైస్ ప్రెసిడెంట్ తారాచంద్‌లతో పాటు సెంట్రల్ కమిటీ సభ్యులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సింగరేణి గిరిజన ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్నిక కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని వారు తెలిపారు.

## ప్రశంస పత్రాలు అందజేత

**నస్పూర్, ఆగస్టు 30, నస్పూర్**



ఓ ఫామ్స్ డిజిటలైజేషన్‌లో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులు మోనిక, నాగేంద్ర వర్మ, రజిత, పి. విజయలక్ష్మి ్ర, ఇ.లలిత, మహేష్ కుమార్, ఎస్.అరుణ కుమారిలకు శనివారం ఆర్.కె 8 డిస్పెన్సరీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్, జీఎం సేఫ్టీ (కార్పొరేట్) చింతల శ్రీనివాస్, జీఎం సేఫ్టీ (బెల్లంపల్లి రీజియన్) రఘు కుమార్, జీఎం (సేఫ్టీ) రామగుండం మధుసూదన్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ లు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులు తమ విధుల్లో ప్రతిభ కనబర్చడం సంతోషకరమని, భవిష్యత్తులో ప్రశంస పత్రాలు, బహుమతులు సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎంఓ డాక్టర్ పి. రమేష్ బాబు, డాక్టర్ మురళీధర్, డాక్టర్ లోకనాథ్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత వస్తువులు వినియోగించాలి

**❋ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వాల్టా అథారిటీ సభ్యులు గుండేటి యోగేశ్వర్**

**నస్పూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త**




గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే పూజ కార్యక్రమాల్లో భక్తులు పర్యావరణహిత వస్తువులు వినియోగించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వాల్టా అథారిటీ సభ్యులు, పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శనివారం నస్పూర్ టీఎన్జీవో హౌసింగ్ బోర్డు సొసైటీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద బొమ్మ రాజేశ్వర్ రెడ్డి, అంజయ్య దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారని, ప్రతిరోజు ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినాయకుని పూజలో భక్తులందరూ తప్పనిసరిగా పర్యావరణహిత పూజ సామాగ్రిని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత, బట్ట, జనపనార, కాగితం, ప్రకృతి మిత్ర పదార్థాలతో చేసిన సంచులు వాడాలని, అన్నప్రసాద, అల్పాహార వితరణ సందర్భంలో స్టీలు పళ్ళాలు, స్టీలు గ్లాసులు వినియోగించాలని, ప్రసాద వితరణలో సహజమైన విస్తరాకులు, దొప్పలను, ప్లాస్టిక్ రహిత చెంచాలు వినియోగించాలని పేర్కొన్నారు. వినాయక మండపం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పచ్చదనం పెంచి పండుగల యొక్క పరమార్థాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షుడు గడియారం శ్రీహరి, తాసిల్దార్ సంఘర్షు సంతోష్ , ఉత్సవ కమిటీ బాధ్యులు పొన్న మల్లయ్య, మొండయ్య, వెంకటేశ్వర్, మహిళా కార్యకర్తలు స్వర్ణ, సత్యవతి, రాధ, భక్తులు, బాలలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణ హెచ్‌ఎంఎస్‌తోనే సాధ్యం

**హెచ్‌ఎంఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్హెచ్‌ఎంఎస్ - గౌరవ అధ్యక్షురాలిగా కల్వకుంట్ల కవిత**

**- శ్రీరాంపూర్‌లో హెచ్‌ఎంఎస్ 26వ ద్వైపాక్షిక మహాసభలు**

**నస్పూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త**




సింగరేణి పరిరక్షణ హెచ్‌ఎంఎస్‌తోనే సాధ్యమని హెచ్‌ఎంఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ అన్నారు. శనివారం నస్పూర్ కాలనీలోని గోదావరి ఫంక్షన్ హాల్‌లో హెచ్‌ఎంఎస్ 26వ ద్వైపాక్షి క మహాసభలు ప్రారంభం అయ్యాయి. మొదట సభ ప్రాంగణంలో హెచ్‌ఎంఎస్ జెండా ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎంఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ, కేంద్ర కార్యవర్గం, హెచ్‌ఎంఎస్ 12 ఏరియాల ఉపాధ్యక్షులు, బ్రాంచ్ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ పేరును అఖిలభారత మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్‌గా మార్పు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కుట్రల నుంచి యూనియన్‌ను కాపాడుకోవడంతో పాటు సింగరేణి సంస్థ ఒరిస్సా లాంటి రాష్ట్రాలకు విస్తరించడం వల్ల యూనియన్ పేరు మార్పు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కార్మికుల పలు సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జాగృతి నాయకురాలు కల్వకుంట్ల కవితను హెచ్‌ఎంఎస్ యూనియన్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. పలు ప్రధానమైన తీర్మానాలు చేసి ఆదివారం నాడు జరగబోయే మహాసభలో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్ సింగరేణి విభాగం అధ్యక్షులు తిప్పారపు సారయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గడిపెల్లి కృష్ణ ప్రసాద్, శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, బ్రాంచ్ కార్యదర్శి పొనగంటి అశోక్‌లతోపాటు 12 ఏరియాల ఉపాధ్యక్షులు, బ్రాంచ్ కార్యదర్శులు, కేంద్ర కార్యవర్గం, ఎస్ టి పిపి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు విక్రమ్, సాయి కృష్ణారెడ్డి, ప్రదీప్ రెడ్డి, జాగృతి

**యువత, అధ్యాపకులలో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించేందుకు**

# ఫిజికల్ ఐడియా థాన్

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని యువత, అధ్యాపకులలో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇన్నోవేషన్ ఫర్ తెలంగాణ యూత్ (ఐ4టివై) 2.0, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఫిజికల్ ఐడియా థాన్ నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, టాస్క్ జిల్లా మేనేజర్ సాయికుమార్, ఐ4టివై ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య, హెడ్ హెల్డ్ హై ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి హాజరై ఆవిష్కరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "సామాజిక ఆవిష్కరణలు సరళమైన జీవితానికి" అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధిలో నూతన ఆవిష్కరణలు ప్రాధాన్యమని, ప్రజా ప్రయోజనకర ఆవిష్కరణల ద్వారా అవసరాలు సమకూర్చడంతో పాటు వనరులను పొదుపుగా వినియోగించుకోవచ్చని, సమాజానికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ద్వారా సృష్టించిన ఆవిష్కరణలను అమలు చేసే విధానాన్ని వివరించడం, ఆవిష్కరణలను అమలు చేయడం కొరకు చేపట్టాల్సిన విధానాలను తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయమని, ఇందులో ఎంపికైన ఆవిష్కరణలను రూపొందించిన ఆవిష్కర్తలకు 6 నెలలు శిక్షణ అందించి ప్రజా ప్రయోజనకరంగా వ్యాపార అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగం చేయడం కంటే ఉపాధిని సృష్టించి మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం మంచి అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి 160 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా 140 మంది హాజరయ్యారని తెలిపారు. ఐడియా థాన్ కార్యక్రమంలో 18 35 సంవత్సరాల వయసు గల యువత, అధ్యాపకులు వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించేందుకు వినూత్న ఆవిష్కరణలను సిద్ధం చేసి వ్యవస్థాపక విద్య అభివృద్ధి చేసేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల జిల్లాకు చెందిన మిమ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు దినేష్ కార్తీక్ టీం తయారు చేసిన ప్రోటో టైపు ఆవిష్కరణలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలను దర్శించుకున్న గజేందర్

**బోథ్, ఆగస్టు 30, ప్రభాతవార్త**

బోథ్ మండలంలోని వినాయక నవరాత్రులను పురస్కరించుకొని పలు కాలనీలలో వినాయకుడిని ప్రతిష్టింపజేసిన మండపాలను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ దర్శించుకున్నారు. మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మండపాల నిర్వాహకులు ఆయనను సన్మానించారు. గజేంద్ర మాట్లాడుతూ, భక్తిశ్రద్ధలతో నవరాత్రులు నిర్వహించుకొని ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని తెలియజేశారు. వీరితో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.